# సాతాను యొక్క క్రియలు

**పాఠ్యోద్దేశం :** దేవుడు మానలను సృష్టించిన విధానములోనే సాతాను మానవులతో వ్యవహరించునని తెలిపి, లోకములో తన శిష్యులను సాతాను ఎట్లు ఏర్పరుచుకొనుచు, "క్రీస్తునందున్న" కొందరిని ఎట్లు మ్రింగివేయునో చూపుట.

## ఉపోద్ఘాతము

సాతను యొక్క శక్తి స్వభావములను గూర్చి ముందు పాఠములలో నేర్చుకొని యుంటిమి. లేఖన సందర్భములను బట్టి సాతాను యొక్క చర్యలను చూపుటయే, ఈ పాఠములో మనము చేయబోవు మొదటిపని. ఆ మీదట ఈ లేఖనములను ఆచరణ యోగ్యమైన రీతిలో అన్వయించు కొందుము.

## పాఠము

దేవుని రాజ్యసంబంధులు కానివారిని ఉత్పత్తి (produce) చేయు విత్తనము లన్నింటిని అపవాది విత్తును (మత్తయి 13:38,39). నేర్పులేని మూఢుల వితర్క వాదములను బట్టి భక్తిగలవారిని సహ తన ఇష్టానుసారముగా చెరపట్టి సాతాను వారిని చెరలో ఉంచును (2 తిమోతి 2:26). తన యొక్క అనారోగ్యకరమైన తత్వ జ్ఞానముతో మానవుల హృదయములను నింపి, వారి యొక్క జీవన చర్యలలో ప్రవేశించును. కాబట్టి, వారు నరహత్య చేయుదురు. అబద్ధము లాడుదురు. (లూకా 22:3; అపొ. కార్య 5:3).

దేవుని కుమారులైనవారిని ఒక్కొక్కరిని మ్రింగివేయుటకు సాతాను తంత్రములను పన్నును. గర్జించు సింహము ఎంత పట్టుదల కలిగియుండునో సాతానును అంతే పట్టుదల గలవాడై యున్నాడు (1 పేతురు 5:8). "క్రీస్తునందున్న" వారిని "లోకము నందు" వారిని తప్పు త్రోవలో నడిపించుటకు సువార్తికునిగాని, ఉపదేశకునిగాని వాడు వినియోగించుకొనును (2 కొరింథీ. 11:14). క్రీస్తువలె క్రైస్తవులు ప్రవర్తించనప్పుడు సాతాను వారి దరిదాపులలోనే వుండి, వారి బ్రతుకులలోతన యొక్క అన్యాయ తంత్రములను సాతాను ఉపయోగించుకొనును. (2 కొరింథీ. 2:11, 1 కొరింథీ. 7:5, ఎఫెసీ. 4:27). అర్హతలు లేనివారు పెద్దలుగా నియమింపబడునప్పుడు సంఘము శిక్షావిధికి లోనగునట్లు చేయుటలో వాడు కృషి చేయును (1 తిమోతి 3:6).

సాతాను మానవులను నలుగగొట్టి శరీరరోగములతో వారిని పీడించును (అపొ. కార్య. 10:38; లూకా. 13:16). కొందరు క్రైస్తవులను వాడు చెరలో వేయించగలడు. (ప్రకటన. 2:10; 12:13-17). లోకమునకు సువార్త ప్రకటించబడినను, మనుష్యులు దానిని గ్రహించకుండినప్పుడు వాక్యమును ఎత్తికొని పోవుటకు వాడచ్చటనే నిలిచి యుండును (మత్తయి. 13:19). యోబును వాడు అన్యాయముగా నిందించెను (యోబు. 1:6). క్రీస్తును వాడు శోధించెను (మత్తయి. 4:3). పౌలు మరియు, పౌలుతో కలిసి పనిచేయువారిని వాడు అభ్యంతరపరచెను (1 థెస్స. 2:10). మోషే శరీరమును గూర్చి ప్రధానదూతయైన మిఖాయేలుతో వాదించెను (యూదా. 9).

సాతానుతో సహవాసము చేయుట వలన ఘోరమైన ప్రతిఫలములు సంభ వించును. పిల్లలు తల్లితండ్రుల వలె ప్రవర్తింతురు. **అపవాది పిల్లలు అపవాదివలె ప్రవర్తింతురు**. కావున, వారు అపవాది పిల్లలని తేటపరచబడుదురు. (1 యోహాను 3:10; యోహాను 8:44) ఇస్కరియోతు యూదాను యేసు సాతాను అని చెప్పెను (యోహాను 6:70). యేసు ఒక సందర్భములో పేతురును కూడా "సాతాను" అని పిలిచెను (మత్తయి. 16:23). యూదాలో సాతాను ప్రవేశించగా, వాడు దేవుని కుమారుని అప్పగించెను.

సాతాను అననీయ హృదయమును నింపగా అతడు అబద్ధమాడి పరిశుద్ధాత్మను మోసగించెను (అపొ. కార్య. 5:3). హుమనైయును. అలక్సెంద్రును దేవదూషణ చేసినందున సాతానుకు అప్పగింప బడిరి (1 తిమోతి. 1:20). కొరింథులో నున్న సంఘములో ఒక సభ్యుడు సాతానుకు అప్పగింపబడెను (1 కొరింథీ. 5:5). తమ యొక్క లైంగిక వాంఛను తృప్తిపరచుకొన వెదికినప్పుడు యౌవనస్థులైన కొందరు క్రైసవ విధవరాండ్రు సాతానును వెంటాడిరి (1 తిమోతి 5:15) అవిశ్వాసుల మనో నేత్రములకు సాతాను **గ్రుడ్డితనము** కలుగజేసెను (2 కొరింథీ. 4:4). స్ముర్నలో సాతనుకొక సొంత సమాజ మందిరము కూడా ఉన్నది (ప్రకటన 2:9)

విశ్వాసులైన క్రైస్తవుల విషయములలో యేసు సాతానుని శక్తిహీనునిగా చేసి యున్నాడు (హెబ్రీ 2:14). దీనిని బట్టి, ఆయన మనలను ఒంటరిగా విడిచి పెట్టలేదని గ్రహించవలెను. అయితే దేవుని సర్వాంగకవచమును మనము ధరించు కొనినపుడు, దేవుడు సాతానుని మన పాదముల క్రింద చితుక త్రొక్కించును (రోమా. 16:10;ఎఫెసీ 6:11). మనము అపవాదిని ఎదిరించ వలెను విశ్వాసమందు స్థిరులై యుండవలెను. అప్పుడు వాడు మన యొద్ద నుండి పారిపోవును (యాకోబు 4:7, 1 పేతురు 5:9). యేసు రక్తమును బట్టియు సాక్షాధారమైన దేవుని వాక్యమును బట్టియు, ఈ లోకములోని మన జీవితములను నిత్యజీవము కంటె ఎక్కువగా ప్రేమింపకుండుటను బట్టియు మనము సాతానును జయించియున్నాము. (ప్రకటన 12:11). యేసు ఉపదేశములను మనము పాటించుచూ ఆయన సారూప్యములోనికి మార్పు చెందుచునప్పుడు సాతానును ఆప గలము. (ఎఫెసి 4:27; 2 కొరింథి. 2:10,11)

ఇంతవరకు చెప్పియున్న ఈ సమాచారమును మనము వినియోగించుకొని, దేవుడు మనలను సృష్టించిన విధానములోనే సాతాను మనతో వ్యవహరిచుననిగ్రహించు కొందము. ఈ సమయములో మొదటి భాగములోని రెండవ పాఠమును పునఃశ్చరణ చేసుకొనవలసియున్నది. లోకములో సాతాను యొక్క ప్రత్యక్షమే **మనుష్యుల సమస్యకు** ప్రారంభము అని మనమందరమును అంగీకరించ

గలము. తమ యొక్క తల్లిదండ్రుల నీచమైన స్వభావమును, పుట్టిన ప్రతీ శిశువు అను వంశికముగా పొందక పోవుట ఆశ్చర్యము కదా! అయినప్పటికిని పసిపిల్లల విషయములో, గృహవాతావరణమున కెంతో ప్రాధాన్యత గలదనుట స్పష్టమే. తన యొక్క గుర్తును సాతాను చిన్న పిల్లలపై వారి చిరు ప్రాయమందే వేసికొనును. కాని అది జరుగుట తల్లితండ్రుల ద్వారా గాని, ఇతరుల ద్వారా గాని సంభవించును.

సరే, మానవుల బ్రతుకులలో నీచస్థితి కలిగించుటకై సాతాను వహించు పాత్రయేమి? మానవజీవితములలో తమ యొక్క సహజ కోరికలను తృప్తిపరచు కొనుటకు వెదుకుచున్న జీవన విధానములో సాతాను పాత్రయుండును. మనము దేవునిచే సృష్టింపబడిన విధానములోనే సాతాను మనతో పనిచేయవలసియున్నది. సహజ వాంఛలను మనము తృప్తిపర్చుకొనుట ఎట్లో నిరంతరము నేర్చుకొనుచున్నందున, యిదే తావులో సాతాను తన వ్యాపారము తాను జరుపుకొనుచున్నట్లు కనుగొనగలము. యుక్తవయస్కులను, పెద్దవారిని ప్రభావితము చేయునంతగా చిన్న పిల్లలను ప్రభావితము చేయడు. తమ అవసరాలకు సంతృప్తిని కనుగొనగలమని **చిన్న పిల్లలు** నమ్ముదురు. తమ లక్ష్యములలో వారికి విశ్వాసము గలదు. తల్లిదండ్రులే తమ బిడ్డల సహజ వాంఛల తృప్తి కొరకెక్కువగా ప్రయాసపడుదురు, అయినను, యుక్త వయస్కులు మరియు పెద్దవారి విషయములలో కథ మారుచున్నది. మనము దేవుని ఆజ్ఞలను ఎరుగక పోయినను ఈ మార్పు మరింత చెడుగు కొరకే అగును.

మానవులు విగ్రహములను ఆరాధించినను, ప్రజల నుండి పూర్తిగా ఆహారమును తీసివేయునట్లు దేవుడు సాతానుని అనుమతింపలేదు (అపొ. కార్య. 14:17). ఆదాము, హవ్వలు దేవుని నిబంధన మీరిన తరువాత ఆహారం సంపాదించటం చాలా కష్టతర మయ్యెను (అది. 3:17-19). ఆహారము, ఇతర ప్రాథమిక అవసరతలు సంతృప్తిపరచ బడక పోయినప్పుడు, కొన్నిచెడు లక్షణములు పెంపొందును. కాని తృప్తికి కావలసిన వాటి విషయములో దేవునిని నమ్మనియెడల, అత్యంత అనారోగ్యకరమైన ఉద్వేగములు పెంపొందును. మోషే, మరియు ఇశ్రాయేలీయుల చరిత్రే ఒక ఉదాహరణ (నిర్గమ. 16:2,3). యేసు యొక్క ఆకలి అను కోరికలోని శక్తి ద్వారా. ఆయనను శోధించుటకు అపవాది ప్రయత్నించెను (మత్తయి 4:1-4).

ఏదెను వనము నుండి ఇప్పటివరకును మన ప్రాథమిక అవసరతలను తృప్తి పరచు కార్యక్రమమును దేవుడు కలిగియే యున్నాడు. క్రైస్తవులు దేవుని రాజ్యమును మరియు నీతిని మొదట వెదకవలెనని యేసు ఆజ్ఞాపించెను (మత్తయి 6:33). ఒక ఉద్యోగమును సంపాదించు కొనుట అనునది "మొదట వెదకుట"లో ఇమిడియున్నది. ఇవన్నియు సాధ్యమైనను "ఎవడైనను పనిచేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని" పరిశుద్ధాత్మ సంఘమునకు యిచ్చిన ఆజ్ఞ అమలు పరచబడును (2 థెస్స 3:10). ఏదెను తోట మొదలు దేవుని ప్రజలు పనిచేయు నియమమును పొందియున్నారు. (ఆది. 3:19; ఎఫెసి 4:28; 2 కొరింథీ. 9:10). దేవుని శక్తిని లేక మనలను కాపాడవలెనను ఆయన యొక్క కోరికను అనుమానించినట్లు సాతాను మనలను ప్రేరేపించును. దేవునిని మనము నమ్మలేనప్పుడు మన యొక్క ప్రాథమిక అవసరతలకు సంబంధించి లోభత్వము మన యొక్క క్రొత్త దేవుడగును (new God) (కొలొస్స. 3:5). ఆహారము కొరకు ప్రార్థించునట్లు యేసు తన శిష్యులకు నేర్పించెను (మత్తయి 6:11).

మానవునిలో లైంగికవాంఛను సాతాను పెంపొందించి యుండలేదు. అయిన ప్పటికిని, ఆరోగ్యకరమైన యీ కోరికకు ఎంతో కీడు చేర్చబడినది. ఈ కోరికే చెడ్డదని నమ్మునంతగా మనము నడిపించబడగలము. లైంగిక సంబంధమును గూర్చి కొన్ని అనుమానములను తీర్చుకొనవలెనని కొరింథీ పట్టణములోని క్రైస్తవులు కొందరు కోరిరి. వివాహితులైనవారికొరికీ క్రింది సలహాను అపొస్తలుడైన పౌలు ఇచ్చియున్నాడు.

> *ప్రార్థన చేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలము వరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి మీరుమనస్సు నిలుపలేక పోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి.* *1 కొరింథీ. 7:5*

సాతాను లైంగికవాంఛను అసలు కనిపెట్టనే లేదు. కాని ఈ కోరిక సరిగా సంతృప్తి పరచబడ నప్పుడు మరియు అక్రమమైన పద్ధతులను అనుసరించి ఒక స్త్రీ ఒక పురుషుడు ఈ కోరికను తృప్తిపరచుకొనుటకు ప్రయత్నించినప్పుడు అక్కడనే, సాతాను తన ప్రత్యక్షతను అగుపరచును (1 కొరింథీ. 7:1-9). న్యాయమైన మన సహజ కోరికలను అన్యాయమైన మార్గములలో తృప్తిపరచుకొన్నట్లు సాతాను మనలను శోధించును. మనమెంతో జాగరూకత గలవారము కాని యెడల, దురాశపడవలెనను మనలోని స్వభావము అపవాదికి మనలను ఎరజేయును. మన ప్రాథమిక అవసరతలకు సంబంధముగా సాతాను అధికముగా తన పనిని జరిగించునని మనము నమ్మవచ్చును. లోభత్వము, లైంగిక అవినీతి అను వీటిని గూర్చి లేఖనములనేకములు హెచ్చరించు చున్నవనుట యదార్థము. వీటివలన కలుగు ప్రతిఫలమును గూర్చి లేఖనములు ఎంతో తేటగా చెప్పుచున్నవి (గలతీ. 5:19-21). తమ **ప్రాథమిక అవసరతల** విషయమై దేవుని ఆజ్ఞలను పాటించి యుండని వారి యొక్క లక్షణములను ఈ క్రింది లేఖనము చూపించుచున్నది.

> *అయితే మనస్సు నిలుపలేని యెడల పెండ్లి చేసికొనవచ్చును కామతప్తులగుట కంటె పెండ్లి చేసికొనుట మేలు మరియు పెండ్లియైన వారికి నేను కాదు ప్రభువే ఆజ్ఞాపించున దేమనగా, భార్య భర్తను ఎడబాయకూడదు.* *1 కొరింథీ 6:9,10*

లోకసంబంధులైన మనుష్యులు లైంగికవాంఛ, ఆహారము అనువాటి విషయములో ఎందుకంత అధికముగా ప్రాధాన్యత నిచ్చుచున్నారు? వారి యొక్క ఉన్నత శ్రేణి అవసరతలు తీర్చుకొనుటకైన దేవుని సంకల్పమును వారు చూడ కుండు నట్లు సాతాను, వారికి గ్రుడ్డితనము కలుగజేసినందుల కేనేమో! కావున వారు తమ యొక్క ప్రాథమిక అవసరతలకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చుచున్నారు.

ఈ అవకాశమును మనము పరిశోధింతుము. ఈ క్రింది లేఖనము సూచించు వాటిని ముందుగా మనము ఆలోచించుదము.

> *మా సువార్త మరుగుచేయబడిన యెడల నశించుచున్నవారి విషయములోనే మరుగు చేయబడియున్నది. దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరుచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.* 2 కొరింథీ. 4:3,4

రెండు ప్రత్యేకభాగముతోను, అత్యంత **బలమైన కొన్ని కోరికలతోను** దేవుడు మనలను సృజించెను, దేవుడు మనలను సృష్టించిన విధానము ఆయన యొక్క ఉద్దేశమునకు అనుగుణమైనది. నిత్యకుమారులు (eternal sons)గా మనముండ వలెనని ఆయన కోరెను. గనుక నిత్యమహిమను (eternal glory) మనము కోరుదుము. **సాంఘీక అంగీకారము, సాధన మరియు భద్రతలను కాక్షించు కోరికలను ఆయన మనకిచ్చెను.** నిత్యమహిమయే ఈ కోరికలను సంతృప్తి పరచును. గనుక మనము నిత్యమైనమహిమ కోరుదుము. మన చర్యల యొక్క ఉద్దేశమును మన మెరుగకపోయినప్పటికిని, మన చర్యల ద్వారా అది తెలియజేయబడుచున్నదను వాస్తవమును మనము కాదనలేము.

దేవుడు మనలను రూపొందించిన విధానములోనే సాతాను మనతో వ్యవహరింప వలసి యున్నది. తాను స్వయముగా సృష్టించినవేమియు సాతానకు లేవు. దేవుడు మాత్రమే సృష్టించును. విజయము సాధించుటకై సాతాను దేవుని సత్యము నుండి మానవులను దూరము చేయవలసి యున్నది. దేవస్వభావములో పాలివారగునట్లు దేవుడు మానవులందరిని సృజించెను. ఆయన (యేసుక్రీస్తు) యొక్క స్వకీయ మహిమ మరియు గుణాతిశయములను బట్టి మనము పిలువ బడితిమి (2 పేతురు 1:2-4). అచ్చు, యేసువంటి వ్యక్తిత్వ, శీలమును మనము పెంపొందించ గలిగి, నిత్యము దేవుని కుమారులుగా నుండునట్లు తగిన విధానములో మనము సృష్టింపబడి యున్నాము. సాధన (achievement), సాంఘీక అంగీకారము (social acceptance) మరియు భద్రత (security) అను కోరికలను, ఇట్టి వ్యక్తిత్వ వికాసము, (character development) సంతృప్తి పరచును. ఇది మనకు నిత్యమైన మహిమ నిచ్చును. దేవుని వాక్యమునందు, క్రీస్తు మహిమను కనపరచు సువార్త ప్రకాశమును మనము చూడగలము.

భూ ప్రజలలో ఎక్కువమంది ఈ అవసరతలను సంతృప్తిపరచుకొనుటకు దేవుని యొక్క విధానమును అంగీకరించలేదని చెప్పుటకు విచారించుచున్నాము. దీనికి హేతు వేమనగా, ఈ యుగసంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను. నిత్యమహిమ (eternal glory)ను వారికిచ్చుటకైన దేవుని సంకల్పమును వారు చూడకపోయి నందున, వారు నశించి పోవుచున్నారు. దేవుని పథకము (God's plan)ను, వారు చూడకపోయినను, సంతృప్తికొరకు ఆదేశించు సహజ కోరికలను మాత్రము వారు కలిగియున్నారు. మహిమ, భద్రత అను కోరికలను వారు కలిగియున్నందున, సాతాను తన అధికారము క్రింద వారినుంచు కొనశక్తి గలవాడగును. లోకములోని మానవులు బలమైన ఈ మూడు కోరికలను కలిగి యుండినను, సంతృప్తి నివ్వగల కార్యక్రమము లేవియు వారికి లేవు. సాతాను చేయవలసినదంతయు, సత్యమును చూడకుండునట్లు వారికి **గ్రుడ్డితనమును** కలుగ జేయుటయే.

సత్యము వారిని స్వతంత్రులుగా జేయును. ఈ సహజవాంఛలను తృప్తి పరచు కొనుటకు **అయోమయ కార్యక్రమములను** పెక్కింటిని సాతాను వీరికి అనుగ్రహించెను. సంతృప్తి సాధింపబడ నప్పుడు అపజయముల చుట్టును, అనారోగ్యకరమైన ఉద్వేగ లక్షణములు పెంపొందును. నిత్య భద్రత, నిత్యమహిమ అనువాటిని చాలా మంది విడిచిపెట్టుదురు గనుక లైంగికవాంఛ (sex drive), ఆకలి (hunger drive) అను వాటి మీదనే ధ్యానముంచివాటి **వ్యామోహములో** పడిపోవుచున్నారు. సహజమైన ఆరోగ్యకరమైన తమ స్వంత కోరికలద్వారానే సాతాను, వారిని ఉచ్చులో పెట్టుచున్నాడు. వారిని దేవుడు సృజించిన విధానములోనే వాడు వారితో వ్యవహరించు చున్నాడు. సాతాను చేసినదంతయును, వారికొరకైన దేవుని నిజసంకల్పమును వారు చూడ కుండునట్లు వారికి గ్రుడ్డితనము కలుగజేయుటయే. మిగిలినది తెలికే. అక్కడినుండి వారి పాపము వారిని నడిపించి మరణము ద్వారా వారినేలును.

దేవుడు మనలను సృజించిన విధానమే, యేసు మనలను నడిపించు విధానమై యున్నది. దేవుడు మరియు మానవుని గూర్చిన సత్యమే, బైబిలులో బయలు పరచ బడిన సత్యమైయున్నది. దేవునిరాజ్య పౌరులు "సత్యసంబంధులు" (యోహాను 18: 37). సత్యము మనలను స్వతంత్రుల నుగా చేయును (యోహాను 8:32). పాపము, మరణము మరియు శరీర దురాశల నుండి సత్యము, మనలను విడిపించును. మన శరీర దురాశల ననుసరించి ఈ శక్తులు మన మీద పెత్తనం చేస్తాయి (1 కొరింథీ.6:12). మన మనోనేత్రములను వెలిగించుట ద్వారా సాతాను నుండి కూడా సత్యము మనలను విడిపించును (ఎఫెసీ. 5:6-16).

శిశువులనుగా దేవుడు సరియైనరీతిలో మనలను ఆరంభించి యుండినందులకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పుకొనగలము. మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చెను (హెబ్రీ. 12:9). జన్మించు సమయమందు సత్యము మనలను స్వతంత్రులనుగా చేయదు. ఏలయనగా, మనము స్వతంత్రులుగానే జన్మించితిమి. అయితే, మనము ఆదామునందు యున్నాము. మనము యుక్త వయస్సునకు ప్రవేశించుటకై వచ్చు చుండగా అదే, మనము మార్పునొంది, చిన్న బిడ్డల వంటివారము కావలెనని యేసు చెప్పెను.

> *ఆయన యొక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టియిట్లనెను మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.* మత్తయి 18:2,3

చిన్న బిడ్డలోని విశేషమేమి? దేవుడు వారిని ఎట్లు నిర్మించెనో అదే విధానములో వారు ఉన్నారు. వారిని సృజించిన విధానములోనే వారియొక్క సహజవాంఛలను (inherited drives) తృప్తిపరచుకొన వెదకుచున్నారు. వారిని సృజించిన విధానం లోనే ఈ అన్వేషణ వారి **అధ్యయన విధానమును** ప్రేరేపించును. అయిదవ (5) సంవత్సరములో పిల్లల విధ్యాభ్యాసమును ప్రారంభించితిమని వారి తల్లితండ్రులు తలంచవచ్చును. గాని వాస్తవమునకు పిల్లలు అంత కంటె ముందుగానే తమ స్వకీయ అభ్యసన కార్య క్రమమును ప్రారంభిచుదురు. కేవలము తల్లిదండ్రులు వారితో సహకరించుదురు.

ఉదాహరణకు- పిల్లలు ఆకలి అను కోరికను కలిగియున్నారు ఈ కోరికను తృప్తిపరచుకొను టలో తల్లిదండ్రులు వారితో సహకరించుదురు. పిల్లలు సాంఘీక అంగీకారము అను కోరికను కలిగియున్నారు. ఈ కోరికను తృప్తిపరచు కొనుటకైన తమ పిల్లల అభ్యసన విధానముతో తల్లి దండ్రులు సహకరింతురు. సాధన, భద్రత అను వాటి విషయములో కూడా ఇదేరీతిగా చెప్పవచ్చును. సంతృప్తిని కోరుట బిడ్డయొక్క స్వభావమైయున్నది. వారికి తృప్తిని కలిగించునని తలంచిన విధానమునే వారు అనుకరింతురు.

తమ సహజకోరికలను తీర్చుకొనవెదకు తమయొక్క ప్రక్రియలో వారు గడించిన అనుభవాలను బట్టియే పిల్లల ఉద్వేగములు పెంపొందును. ఈ కార్యక్రమము యొక్క ప్రక్రియ (process)లో ఆరోగ్యకరమైనట్టియు, అనారోగ్యకరమైనట్టియు, ఉద్వేగములు నేర్చుకొనబడును. ఈ **ఉద్వేగముల** మొత్తమే వారి వ్యక్తిత్వము (personality). ఏ శక్తిచే వారు తమయొక్క లక్ష్యములవైపునకు నడిపింపబడిరో, అదే శక్తిచేత వారి శీలము యొక్క బలము ప్రభావితము చేయబడును. ఏలయనగా తమ కోరికల సంతృప్తిని గూర్చిన నిరీక్షణయే చాలామంది పిల్లలకు బలము నిచ్చును. మరియు వారు పాపులు కానందున, వారి స్వభావము పెద్దవారివలెనుండక ఎక్కువగా యేసువలె, నుండును. నాలుగు (4) సంవత్సరముల బాలుని యొక్క అమాయకత్యమును కలిగి సంపూర్ణ స్థితికి ఎదిగిన క్రైస్తవ జ్ఞానముగల ఒక వ్యక్తిని కలుసుకొను విషయము ఎలాగుంటుందో ఊహించగలరా? ఇలాంటి వారిదే దేవునిరాజ్యము. ఆహా! దేవునిరాజ్యము ఎంతగొప్పది.

**ఆరోగ్యకరమైన ఉద్వేగములకును**, బలమైన శీలమునకును పేరు గడించినవారే దేవుని నిత్యరాజ్యపౌరులు. క్రీస్తుకు వెలుపలనున్నవారై క్రైస్తవ్యమును గూర్చి ఆలోచించుచున్నవారికి, చిన్నపిల్లలయొక్క వ్యక్తిత్వమును, శీలమును ప్రారంభగురిగా యేసు చూపుచున్నాడు (లూకా 18:15-17). క్రీసుకు వెలుపలనున్నవారు సాతాను స్వభావము చేత ప్రభావితము చేయబడినవారు. లోకము అను పరిధి (world realm)లో ఎంత ఎక్కువ కాలము వారు జీవించియుందురో, అంత అధికముగా అనారోగ్యకరమైన ఉద్వేగములను పెంపొందితురనుట స్పష్టము. రోజు రోజునకు వారి శీలము బలహీనమగుచుండును.

"క్రీస్తునందు" దేవుని పిలుపును అంగీకరించిన వారిని సాతాను పోగొట్టుకొని యున్నాడు, ఈ పాఠపు మొదటి భాగములో చూపబడిన లేఖనములలో అధికభాగము, సాతాను మనలను తిరిగి సంపాదించుకొనుటకు క్రియచేయు చున్నాడని చూపును. వాడెట్లు ఆ క్రియను చేయును? మనము జ్ఞాపకము చేసికొనవలసినదేమనగా మన సహజ కోరికలను ఎల్లప్పుడును తృప్తిపరచు కొనుటకు ప్రయత్నించుచున్నాము. యేసు యొక్క ఆజ్ఞలను పాటించుట ద్వారా సంతృప్తిని వెదకిన యెడల, సాతానుతో మనకంత సమస్యయుండదు. యేసు స్వరూపములోనికి మనము మార్చబడుచుండగా, మనలను యేసు రక్తము పరిశుద్ధపరచును. మనం వెలుగులో నడుస్తాము కాబట్టి సాతాను మన జీవితం నుండి వేరు చేయబడతాడు (1 యోహాను 1:7). అయితే, వాటిని తృప్తి పరచుకొనుటకు అన్యాయమైన పద్ధతిని మనము ఉపయోగించగోరిన యెడల, మనము చేయు పాపము ద్వారా సాతాను మనపై పట్టుసంపాదించును. యేసు చెప్పిన ఉప మానమునుబట్టి కొందరు క్రైస్తవులు తప్పిపోవుదురని అర్థమగుచున్నది.

> *ముండ్ల పొదలలో పడిన (విత్తనములు పోలిన) వారెవరనగా, విని కాలము గడిచిన కొలది యీ జీవనసంబంధమైన విచారములచేతను ధన భోగములచేతను అణచి వేయబడి పరిపక్వముగా ఫలింపనివారు.* లూకా 8:14

దేవుడు తన విత్తనములను చల్లి, దేవునిరాజ్యకుమారులు అను పంట కోయును. సాతాను కూడా వాని యొక్క విత్తనములుచల్లి, లోకసంబంధులైన పిల్లలు అను పంట కోయును (మత్తయి 13:24-30). మనలను దేవుడు సృష్టించిన విధానము అనుసరించి దేవుడు, మరియు సాతాను మనతో వ్యవహరింతురు. దేవుడు సత్యమును వుపయోగించును, సాతాను అసత్యమును ఉపయోగించును. మనలో ప్రతీ ఒక్కరమును మనలను మనము ప్రశ్నించికొనవలసినదేమనగా **----నేను ఎవరిని వెంబడించుచున్నాను?**

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఈ పాఠములో ఇవ్వబడిన లేఖనముల నుండి సాతానుని గూర్చిన నీ వ్యక్తిగత అభిప్రాయమును వివరించుచు ఒక పేరా వ్రాయుము?
2. దేవుడు మనలను సృష్టించిన విధానములోనే యేసు ఎందుకు మనలను నడిపించ వలెనో వివరింపుము?
3. సాతాను మనతో ఎట్లు వ్యవహరిచవలెను?
4. మనము మార్పునొంది చిన్నబిడ్డలవంటివారము కావలెనని యేసు పలికినప్పుడు ఆయన భావమేమి?

5. అభ్యసన విధానములో శిశువుకు ప్రారంభమెవరు?
6. ఉద్వేగములు ఎట్లు పెంపొందును?
7. జీవిత ప్రారంభదశలోనే తన గుర్తును సాతాను శిశువులపై ఎట్లు వేసుకొనును?
8. తృప్తిపరచుకొనునట్లుగా యేసుకు సాతాను సూచించిన యేసు యొక్క కోరిక ఏది? సాతాను అనుగ్రహించినవాటిని యేసు ఎందుకు తిరస్కరించెను?
9. ఆకలి మరియు లైంగికవాంఛలకు సంబంధించి సాతాను ఎక్కువగా పనిచేయునని ఏల ఊహించగలము?
10. 2 కొరింథీ. 4:3,4 ప్రకారము లోక సంబంధులైన వారిని నశించిన స్థితిలో ఉంచుటకు ఏ సత్యమును చూడకుండా సాతాను పనిచేయును?
11. తాను చేయవలసిన పనిలో ఎక్కువ భాగము మానవుని స్వకీయ పాపమే చేయు నట్లుగా సాతాను ఎట్లు పని చేయును?
12. దేవుని కుమారులను ఉత్పత్తి చేయుటకు దేవుడు విత్తనమునగూర్చి బాగుగా వివరించు ఒక మాట ఏది?